అంబదరి జగదాంబదరి నా వెన్నదిరి కుడికన్నదిరి లంబదరి భ్రమరాంబదరి నా చెంపదిరి అరచెయ్యదిరి

నువ్వా ఆ దరి నేనా ఈ దరి నీ నా ఆశలు ముదిరి రేయి ఆ దరి పగలు ఈ దరి రెండిట నిదరే చెదిరి

అదిరి చెదిరి కుదిరి ముదిరి

నిన్ను నన్ను కలిపెను బదరి ||2|| సపా రిరీ గగా బదరి ||2||

నువు పలికే మాటేదైనా అది నాకు పాటకచేరీ నువు నడిపే బాటేదైనా అది నాకు పల్లకి స్వారీ

నువు నిలిచే చోటేదైనా అది నాకు మధురానగరి నీ చిలిపి పని ఏదైనా అది నాకు మన్మథ లహరి

ప్రేమా ఆ దరి విరహం ఈ దరి చివరికి విరహం చెదిరి నిన్నా ఆ దరి నేడు ఈ దరి రేపటి తాపం ముదిరి

అదిరి చెదిరి కుదిరి ముదిరి

నిన్ను నన్ను కలిపెను బదరి ||2|| సపా రిరీ గగా బదరి ||2||

క్షణమైనా విడలేనంటూ కడుతున్నా కౌగిలి ప్రహరీ కౌగిళ్లే సరిపోవంటూ మోగించా ముద్దుల భేరి

ఉక్కసలే చాలదు అంటూ తెస్తున్నా తేనె ఎడారి తేనెలతో తీరదు అంటూ తనువిచ్చా సరస విహారీ

సరసం ఆ దరి సిగ్గే ఈ దరి మధ్యే మార్గం కుదిరి స్వర్గం ఆ దరి భూమే ఈ దరి మధ్యన మనకే ముదిరి

అదిరి చెదిరి కుదిరి ముదిరి

నిన్ను నన్ను కలిపెను బదరి ||2||

సపా రిరీ గగా బదరి ||2|| || అంబదరి ||

www.telugulyrics.org